నీరాజనం

కథానిక

మారని జీవితం

మ. రుక్మిణీ గోపాల్

నేను గర్భవతి నయ్యానన్న విషయము తెలియగానే అన్తింట, పుట్టింట కూడ ఆనందం మిన్నుముట్టింది. వారి ఆనందానికి అంతులేదు. అదే తొలి చూలు. ఇంకా అత్త వారింట్లోనే ఉన్నాను. అయిదో నెల గాగానే మావాళ్ళు సూడిద తీసుకువచ్చి నన్ను పంపరలసిరందని అడిగారు. "ఇంకా అయిదో నెలేగా, అప్పుడే ఏ మంత తొందర వచ్చింది, ఏడోనెల రాగానే తీసుకెళ్లొచ్చులెండి" అన్నారు మా అత్తగారు. "ఇదే తొలిచూరుగదా అండీ మేము అడిగినా, మీరుపంపినా ఇప్పుడే. ఏదో మేమూకూడా అచ్చట్లు ముచ్చట్లు తీర్చుకుంటాం" అంది మా అమ్మ. ఇంట్లో మా అత్తగారు ఏమీ అనలేదు. నా భర్తకూడా నేనంత త్వరగా వెళ్ళిపోటానికి ఇష్టపడలేదు. కాని ఏమీ అనలేక ఊరుకున్నారు. నేను వెంటనే ప్రయాణమై పుట్టింటికొచ్చేశాను.

మా వాళ్ళంతా నన్ను కాలు క్రింద పెడితే అరిగిపోతానేమో అన్నట్టు చూసేవారు. అది కావాలా, ఇది కావాలా అని అడిగి, ఒద్దన్నా సరే చేసి పెట్టి తినిపించేవారు. అప్పుడు జరిగినంత సుఖంగా నాకు జీవితంలో ఇంకెప్పుడు జరగలేదు. జీవితంలో అన్నిటికంటె అదే ఎక్కువ సుఖమైనరోజులను కున్నాను కాని ఒక విషాదఘట్టం వాటిని చాల దుఃఖకరంగామార్చేసింది.

మా ఇంట్లో పనిచేసే మల్లికూడా కడుపే. నెలలు కూడా మా ఇద్దరికి సమానమే కాని అది రోజూవచ్చి మా ఇంట్లో పనంతా చేసేది. మల్లి నాకు చిన్నప్పటినుంచి కూడా తెలుసు. వాళ్ళ అమ్మ మా ఇంట్లో పనిచేస్తూ ఉండేది. అప్పటికి మల్లి నాలుగైదు సంవత్సరాలపిల్ల. తల్లితోకూడా మా ఇంటి కొచ్చేది. నేను మల్లికంటె రెండు సంవత్సరాలు పెద్ద ఉంటానేమో. మరికి నీల్లు మల్లితో ఆడవద్దని మా అమ్మ నన్ను ఎన్నోసార్లు చాటుకు పిలిచి కొట్టింది. మా అమ్మకు కనపడకుండా మల్లితో కలిసి ఏ పెరట్లోకో పోయేదాన్ని. అక్కడ ఇద్దరం కలిసి మన్నుతో ఆటలాడేవాళ్ళం. ఒక్కొక్కప్పుడు మా అమ్మ నాకు తినేందుకు, ఏ కోవాయో, మైసూర్‌పాకో ఇచ్చేది. అదికూడా నేను నాటుకుండా పోయి మల్లికి కాస్త పెట్టి నేను కాస్త తినే దాన్ని. మల్లికి కొంచెమే పెట్టి నేను ఎక్కువ తినేదాన్ని. అయినా మల్లి కళ్ళల్లో పరిపూర్ణమైన సంతృప్తి కనపడేది. నా పుట్టిన రోజు వచ్చి ఇంట్లో చాలా అడావిడి చేసేవారు, అరోజు నాకు తలంటే నీల్లు పోసేవారు. నా కిష్టమైన పిండివంటలు చేసేవారు. మంచి భరీదైన సిల్కు బట్టలు కుట్టించేవారు. మధ్యాహ్నం ఊళ్లో అందరికి పేరంటానికి పిలిచేవారు. ఆ కొత్త బట్టలు కట్టుకున్నప్పుడు నా హృదయం ఆనందంతో గంతులేసేది. కాని బిక్కముఖంతో చూస్తూ నుంచున్న మల్లిని చూసేటప్పటికి నా ఆనందం అంతా నీళ్ళ కాలిపోయేది. అది నా బట్టల వంక, నగల వంక ఆశగా చూసేది. ఆ చూపు నాకు భరించరానిదిగా ఉండేది. సగం చిరిగిపోయి, చెడుకంపు కొడుతూ, మురికిగా ఉన్న దాని బట్టలు, తైల సంస్కారంలేక చింపిరిగా ఉన్న దాని జుట్టు నాకేసి దిగులుగా చూస్తున్నట్లుండేవి. నా కున్న బట్టల్లో మంచివి ఏగి దానికిద్దామనిపించేది. కాని అమ్మ ఊరుకోదు. కొడుతుంది. అటువంటప్పుడు మల్లికికనపడకుండా ఎక్కడికైనా దూరంగాపోదామనిపించేది. కాని మల్లి నన్ను వదిలేదు కాదు. ఎక్కడికెడితే అక్కడకుకూడా వచ్చేది.

మల్లికి ఎనిమిది సంవత్సరాలు వచ్చే టప్పటికి వాళ్ళ అమ్మ దానిని మా ఇంట్లో తమ్ముళ్ళను చూడ్డానికి ఎత్తుకుందుకు పెట్టింది. మల్లి ఆస్తమానం వాళ్ళను ఎత్తుకు మోసేది. ఎప్పుడైనా చంక నొప్పెట్టి వాళ్ళ నొక్కసారి కిందకి దింపితే వాళ్లు పెద్దగా ఏడ్చేవారు. అమ్మ దాన్ని తిట్టేది ఒక్కొక్కప్పుడు పిల్లలంతా పడుకుని నిద్రపోతున్నా అమ్మ దానికేదో పని పురమాయించేది. నేను మల్లికంటె రెండేళ్ళు పెద్దదాన్ని అయినప్పటికి ఆ వయసు మల్లి కష్టసుఖాలు తెలుసుకునేటంతటిదికాదు. కాని మల్లితో ఆడుకుందుకు వీలులేకపోతోందని నాకు బాధగా ఉండేది.

ఇప్పుడు ఇద్దరం పెద్ద వాళ్ళంమయ్యాము. నాకంటె మల్లి పెళ్ళిముందర అయింది. వాళ్ళమ్మ దానిని ఊళ్లోనే కూలిచేసుకుంటున్న ఒకడికిచ్చి పెళ్లి చేసింది. పెళ్లికి యేమీ ఆడంబరాలు జరగలేదు. పెళ్ళి అయిన తరువాత వాళ్ళ అమ్మ మల్లిని, దాని మొగుడిని పెళ్లి బట్టలతో మాయింటికి తీసుకొచ్చి వాళ్ళచేత మా అమ్మకు, నాన్నగారికి దణ్ణం పెట్టించింది. మాఅమ్మ మల్లికో, రవికల గుడ్డ, కొబ్బరి బొండాం, దాని మొగుడికి రెండు రూపాయలు తాంబూలంలో పెట్టి ఇచ్చింది. నాకింకా అప్పటికి పన్నెండేళ్ళు. నాకంటె రెండేళ్ళు చిన్న అయిన మల్లికి అప్పుడే పెళ్ళి అయిపోయింది!

నాకు పదిహేను సంవత్సరాలొచ్చాయి. అప్పటికప్పుడే మల్లి కాపరానికి వెళ్ళిపోంది. అత్తవారిల్లు కూడా ఆ ఊరే కావటంవల్ల మల్లి అస్తమాను మా ఇంటికొస్తూ ఉండేది. నాతో కబుర్లు చెప్పుకూ కూర్చోటం దానికి సరదా. దాని అత్తగారు మా ఇంట్లో దంపులు దంపుతూ ఉండేది. మా ఇంట్లో దంపుడున్నప్పుడల్లా మల్లి కూడా వాళ్ళత్తగారితో వచ్చేది. అప్పుడప్పుడు నేను దాని మొగుడిని గురించి, అత్తగారిని గురించి అడుగుతూఉండేదాన్ని. అత్త మంచిదేనట, ఏమీ అనదుట. కాని మొగుడుమాత్రం రాత్రుల్లు ఒక్కొక్కప్పుడు తాగొచ్చి కొడతాడట. సంపాదనంతా తాగేస్తాడుట. తన చేతికి ఒక్క చిల్లి కాసి అయినా ఇవ్వడుట. దాని కథ వినటంలో నాకు విచారం కలిగేది. నాకంటే రెండేళ్ళు చిన్నది. అప్పుడే పెళ్ళి అవటం, మొగుడిచేత దెబ్బలు తినటం. రేపు నా మొగుడు ఎలాంటి వాడవుతాడో ఏమిటీ అజ్ఞాత భయం! ఎందుకో నన్నావహించింది!

నాకు 16 ఏళ్లు వచ్చే టప్పటికి సంబంధం స్థిరపడింది. పెళ్లికి నెల్లాళ్ళు ముందునుంచి పెద్దపెద్ద ప్రయత్నాలు చెయ్యటం మొదలెట్టారు. ఇంకా పెళ్లి 4, 5 రోజులుందనగానే ముఖ్య బంధువులంతా వచ్చేశారు. ఇంటిముందర పెద్ద పందిరివేసి, దానిని రకరకాల కాగితపుబుట్టలు, పువ్వులు, గోలుసులతో అలంకరించారు. అనుకున్నముహూర్తానికి పెళ్ళి వైభవంగా జరిగింది. మావాళ్ళు పెళ్ళికొడుక్కి పదివేల కట్నం ఇచ్చారు. వాళ్ళు నాకు కొన్ని నగలు, చీరలు పెట్టారు. పెళ్లి పీటలమీదపెట్టిన ఆ చీరలను చూసుకొని మురిసి పోతున్నాను. ఇంతలోకి ఆకస్మాత్తుగా నాదృష్టి మల్లి మీదికి పోయింది. అది నాపక్కన నుంచుని చీరలను ఆ ప్యాసంగా చూస్తోంది. "చీరలు చాలా బాగున్నాయి అమ్మాయిగారు, మీరు కట్టుకుంటే చాలా బాగుంటారు" అంది అమాయకంగా నవ్వుతూ పాపం, నాకుమల్లేనే దానికి పెళ్లి అయింది. కాని దానికిలాంటి చీర ఒక్కటన్నా లేదు. నాకుమల్లే పెళ్ళి ముచ్చట్లేమీ తీరలేదు. ఆలోచనలచేత నాకు విచారంకలిగింది. అంతా మరిచిపోయి నా ఆనందంలో నేను మునిగిపోయాను.

కొద్దిరోజుల్లో నే. నేను అత్తవారింటికి వెళ్ళిపోయాను. నేను మొదట్లో అనుకున్నట్టు నాకు అత్తవారింట్లో ఏమీ బాధలు లేవు. మల్లి మొగుడిలాగ నా భర్త నన్నెప్పుడుకొట్టలేదు. చిన్నప్పటినుంచి మల్లితో స్నేహ కారణమో, ఏమో, ఎల్ల వేళల నా జీవితాన్ని మల్లి జీవితంతో సరిపోల్చుకోటం నాకు అలవాటయి పోయింది. మల్లి మొగుడు దాన్ని ఎందుకు కొడుతున్నాడు? నా భర్త నన్నింత ప్రేమగా చూస్తున్నాడే! మల్లి మొగుడు దాన్ని అలా కొట్టేందుకు కారణం వాడి ఆర్థిక పరిస్థితే కావచ్చు. పగలల్లా విధి విశ్రామం లేకుండా కష్టపడితేనే కాని వాడికి రూపాయి డబ్బులు చేతిలోపడవు. పగల్లా పడిన ఈ కష్టాన్ని మర్చిపోయేందుకు తాగుతాడు. దానితో యిక బళ్లు లెలియక ఏమాత్రం చిరాకెత్తినా, పెళ్లాన్ని పట్టుకు కొడతాడు. కాని నా భర్తకు అటువంటి బాధలు లేవు. ఇంటికి వచ్చేటప్పటికి అన్ని వస్తువులు జాగ్రత్తగా అమర్చి ఉంటాయి. ఇంక చిరాకు కలిగేందుకు అవకాశం ఏముంటుంది? రోజులు గడుస్తున్నకొద్ది నాలో కొత్త భావాలు రేకెత్తేవి. ముఖ్యంగా మల్లి విషయంలో మల్లి జీవితంలో కొన్ని మార్పులు కలిగితే బాగుండుననిపించేది. కాని అది ఎలాగో నాకు అర్థమయ్యేది కాదు. దానినిగురించి నేను చెయ్యవలసింది ఏమున్నా ఉండేమో తెలిసేది కాదు.

రెండు సంవత్సరాలు పూర్తి అవుతుండగానే నేను పురిటికి పుట్టింటికి పోయాను. మల్లిని కలుసుకున్నాను. దానిజీవితంలో కూడా కొన్ని మార్పులు కలిగాయి. వాళ్ళమ్మ క్షయతో బాధపడి చచ్చిపోయింది. మాయింట్లోపని దాని అత్తగారు తీసుకుంది. సాధారణంగా మాయింట్లోపనికి మల్లే వచ్చేది. దానిపని పూర్తయిన తరువాత ఇద్దరం కూర్చొని చాలసేపు చిన్న నాటి ముచ్చట్లు చెప్పుకొనేవాళ్ళం.

నేను పురిటికి వచ్చానంటే మల్లికి ఎందుకో సంతోషం అంత. మాఅమ్మ కంటెకూడా ఎక్కువ సంతోషించేదేమో! దానికి కారణం ఈ నారి నేను ప్రతిసారీ 1, 2 నెలలకే వెళ్ళిపోక అక్కడ వాలకాలం ఉండటం; దానిపని అయిపోయిన వెంటనే ఇంటికిపోక, నాతో గంటలతరబడి కూర్చుని కబుర్లుచెప్పేది. నాకు కూడా దాని కబుర్లు వింటూ కూర్చోటం సరదాగాఉండేది. నాపని విషయమై ఎక్కువ శ్రద్ధచూపెట్టమని అమ్మ మల్లికి పురమాయించింది. మల్లి కూడా చాలా శ్రద్ధ చూపెట్టేది. నేను నీళ్ళు పోసుకునేటప్పుడు వంగిపాదాలు కాళ్ళురుద్దుకోవటం అమ్మ చూసిందంటే "అదేమిటే? అలా ఒంగోకు; మల్లిరుద్దుకుందిలే" అనేది. మల్లి కూడా "మీరలా కూర్చోండి అమ్మాయి గారు నేను రుద్దుతాను" అనేది. దానిచేత రుద్దించుకోవడం నాకు సిగ్గుగా ఉండేది. దానికీ నాకూ సమానమైన వయసులే. ఆ వయసు కడుపుతో అదిమాత్రం ఎలావంగి రుద్దగలదు? దానికి మాత్రం కష్టంగా ఉండదా? అనిపించేది.

తొమ్మిదో నెల వచ్చినా అదిఇంకా దంపులకు వచ్చేది. గంటల తరబడినీ కూర్చుని రెండు బస్తాల బియ్యం జల్లిస్తుంటే దానికి నడుం నెప్పెట్టదా అనిపించేది. నాకు ఒక అరగంట ఏకధాటిగా కుర్చీలో కూర్చుంటే నడుం నెప్పిపెట్టేది. ఆ దంపులయిన తర్వాత మా ఇంట్లో పడే మేలెడు అంట్లను తోమేది. లంకంత ఇల్లు తుడిచేది. ఇది కాక మధ్య మధ్యన ఇల్లుకడగడం, నాలుగేసి కుంచాల పప్పులు బాగుచెయ్యటం ఇలాంటిపనులు తగలేవి. ఇన్నీ చేసి ఇంటికెళ్ళినా, మళ్ళీ అక్కడాపనే. వంటచేసుకోవటం, ఇల్లు రాగుచేసుకోవటం ఇలా విధివిరామం లేకుండా రోజల్లా పనిచేసేమల్లి, మనిషేనా అనిపించేది. తెల్లారగట్ల మళ్ళీ కోడికూతజాముననేలేచి మాఇంట్లో పని చేసేది. నాకేనాక అలాంటి పరిస్థితి ఎప్పుడిలే నేను బ్రతకగలనా అనిపించేది. దాని ఇప్పుడు మల్లి ఎలా బ్రతుకుతోంది? సమాధానం ఎంతఆలోచించినా దొరకడంలేదే.

తొమ్మిదోనెల గాగానే మా అత్తవారు నాను సూడిద తీసుకవచ్చారు. రకరకందల రూపాయల విలువగల చీరను తెచ్చారు. మిఠాయి, కాజాలు, చిలకలు, కర్రాకులు, అరటిపళ్ళు, గుత్తాయిపళ్ళుబోలెడన్ని తీసుకొచ్చారు. వీట్లన్నిటికంటే చీర నన్నెక్కువగా ఆకర్షించింది. జరీతో వున్న ఆ చీరను చూసుకు మురిసిపోతున్నాను. మళ్ళీ, మల్లి ప్రత్యక్షం "ఏవేం తెచ్చారు అమ్మాయిగారూ" అంటూ నిష్కల్మషంగా నవ్వుతూ అడిగింది. నాకు తెచ్చిన చీర, తినుబండారాలు చూసేటప్పటికి దాని ముఖం సంతోషంతో ఇంత అయింది. నా వస్తువులను చూసి దానికెందుకంత సంతోషం? తనకు లేవని ఈర్ష్య కలగదా? ప్రక్కింటివారి కోడలి దగ్గర గాని, అమ్మాయి దగ్గర గానీ ఏదైనామంచి చీరైనా, వస్తువైనా చూస్తేఅలాంటిది మనకుఉంటేబాగుండు అనిపిస్తుంది! మరి మల్లికెందుకు అలా ఉండదు? ఆ ప్రశ్న నా ఎదుట ఒక సమస్యలా ఉంచేది. ఆఖరికి ఉండబట్టలేక "మల్లీ, మీఅత్తగారు నీకు సూడిద ఇవ్వలేదా?" అన్నాను. "మాకు సూడిదలేలా వస్తాయి అమ్మాయిగోరు. రెక్కాడితేనేకాని డొక్కాడదు. సంపాదన తిండికే చాలదు. ఈటికెక్కడనుంచి వస్తుంది?" అంది. దాని ముఖంలో మళ్ళీ అదే నవ్వు, నిష్కల్మషమైన నవ్వు, మానవ ప్రపంచకంలోని తన హక్కులను, సుఖాన్ని తెలుసుకోలేని అమాయకమైన నవ్వు, ఆ నవ్వు ముఖం నేను చూడలేకపోయాను. క్రొత్తచీరమీది జరీకళ్ళు నన్ను చూసి నవ్వుతూ "మా మీద నీకేంఅధికారం ఉంది?"అని అడిగినట్టనిపించింది. ఆ చీర నక్కడేవదలి ఆదరిలికి వెళ్ళిపోయాను.

నాకు పురుడు వచ్చే రోజు లొచ్చాయి. మల్లికి అంతే. అది ఇంకా మా యింట్లో పనికి యథాప్రకారంగా వస్తూనే ఉంది. నేను తిన్న కంచమైనా కడుక్కోకుండా గడపటం అది రోజల్లు అలా పని చెయ్యటం! అబ్బ ఎంతబాధ: ఈ బాధ నాకడుపులో శిశువుకంటే ఎక్కువ బరువుగా ఉంది! నేను చెయ్యవలసిందేమిటో నాకు బోధపడలేదు. అందులో నాకు బాధ్యత లేదనిపించింది. ఒక్కొక్కప్పుడు నాకు నడుం పీకేది. కాళ్ళు లాగేవి. మల్లి నా నడుం తోమేది. కాళ్లు పిసికేది. దానివల్ల నాకు కొంత ఉపశమనం అయ్యేది, దానిచేత అలా చేయించుకోటం బాధగానే ఉండేది. కాని ఎందుచేతనో ఏమీ అనేదానిది కాదు.

ఒకరోజురాత్రి నాకు నొప్పులు ప్రారంభించాయి. పురుడు చాలా కష్టమైపోయింది. ఊళ్లోఉన్న లేడీ డాక్టరు స్వాధీనంకాలేదు. వన్నోకాళ్లో ఎక్కించుకుని పట్నం తీసుకపోయారు. అక్కడ పెద్దడాక్టరు నన్ను పరీక్షించి పిల్లసరియైన స్థానంలో లేదని, అందుచేతనే పురుడు రావటంలేదని,అక్కడ హాస్పిటల్‌లో కొన్నాళ్ళుండాలని సలహా ఇచ్చారు. మా వాళ్ళు రోజుకు 5 రూపాయల చొప్పున ఓ గది అద్దెకు తీసుకుని నన్నందులో ప్రవేశపెట్టారు. తరవాత డాక్టరువచ్చి, నా కడుపును బాగా బిగించి కట్టివేశాడు. ఎడతెరిపి లేకుండా పడుతున్న నాబాధ అప్పటికి కొంత ఉపశమించింది. రోజూ రెండు ఇంజక్షన్‌లు ఇచ్చేవాడు. అలా 15 రోజులున్నాను. తరవాత ఓనాడు కొద్ది బాధతో పురుడు సవ్యంగా వచ్చేసింది. మగపిల్లవాడు పుట్టాడు. పిల్లాడి ముఖం చూసుకుని నేనుపడ్డ బాధంతామర్చిపోయాను. తొమ్మిదోనాడు మాఊరు వొచ్చేశాం.

ఇంటికి చేరినాడు మల్లి ఎందుచేతనో పనికిరాలేదు. దాని అత్తగారు వచ్చింది. "మల్లి ఎందుకు రాలేదు? పురుడు వచ్చిందా?" అని ఎంతో సంతోషంతో అడిగాను. దాని అత్తగారుపెద్దగాఏడవటం మొదలుపెట్టింది. "మల్లి ఇంక లేదు అమ్మాయిగారు. మిమ్మల్ని ఇడిసిపెట్టిఎల్లిపోయింది"అంది బావురుమంటూ. నాకు కొంతసేపటి వరకు నోటమాట రాలేదు. స్తంభించిపోయాను. "ఎలా పోయింది"అన్నాను అప్రయత్నంగా. "కవలేక సచ్చిపోయిందండి"అంది దాని అత్తగారు ఇంకా ఏడుస్తూనే!"డాక్టరుని తీసుకుగాలేదా? అన్నాను ఆతృతగా కాని వెంటనేనా పొరపాటు నాకర్థమయింది. మల్లి అత్తగారు ఆకాశంకేసిమాసి ఏడుస్తూఅక్కడ నుంచి వెళ్ళిపోయింది. నా కళ్ళ ముందర మల్లి నవ్వు ముఖం తాండవించింది. నేను బిడ్డను కనలేకపోయాను. డాక్టర్ లేకపోతే నేనూ మల్లిలా చచ్చిపోవలసినదాన్నే. కాని నా తండ్రి వందలు ఖర్చుచేసి నన్ను బ్రతికించుకున్నాడు. మల్లి శాశ్వతంగా నిద్రపోయింది. మల్లిజీవితం మొదటినుంచి నిరాడంబరంగా జరిగింది. చావుకూడా అలాగే జరిగిపోయింది. కష్టజీవి మల్లి! జీవితంలో ఒకనాడైనా సుఖం ఎరగని మల్లి! అసంపూర్ణ జీవితాన్ని ఆఖరుచేసుకున్న మల్లి. మల్లి నవ్వు మొహం మళ్ళీ మళ్ళీ కనిపించింది. మల్లిపందిరవలె నా జీవితం చుట్టూ అల్లుకున్న మల్లి! మళ్ళీ మళ్ళీ నవ్వు మోము కనిపించింది!

జుపిటర్ వారి "ఇన్‌స్పెక్టరు"లో అంజలీదేవి, బాలచందర్

నూతనాంధ్రలో పదవుల పంపకం కోసం కాంగ్రెసు, పి. యస్. పి. లోకపార్టీల గుద్దులాట

బజారు కెక్కిన బలవంతపు దాంపత్యం

విశ్వమానవసౌభ్రాతృత్వానికి కమ్యూనిజానికి మార్గంచూపేటట్టి కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని మార్క్సు మహాశయుడు రూపొందించి నూరు సంవత్సరాలుదాటిపోయింది. నాటి నుండి నేటివరకు కాలచక్రాన్ని వెనక్కు త్రిప్పడానికి ప్రయత్నించి విఫలులై కాలగర్భంలో కలసిపోయిన పరాన్న భుక్కులు, రాజులు, భూస్వాములు, పెట్టుబడిదార్లు,కమ్యూనిస్టు బూచిని చూపి ఒకరినొకరు బెదిరించుతూ తమ స్వార్థ ప్రయోజనాలను ఫల ప్రదమొనరింపజూచారు. రాజ్యాల కోసం యుద్ధాలుచేసి ప్రజానీకాన్ని బాధలకు లోనుచేయడమేగాక, ఒకరి నొకరు హతమార్చుకున్నారు. వారు కాలగర్భంలో కలసిపోయారు. కమ్యూనిజం మాత్రం దిన దిన ప్రవర్ధమానమవుతూ నేడు బ్రహ్మాండమైన ప్రపంచ శక్తిగా రూపొందింది.

నేటి మన ఆంధ్ర రాజకీయరంగపు పరిస్థితిగూడ ఇదే సత్యాన్ని చాటుతోంది. కమ్యూనిస్టు బూచిని చూపి ఆంధ్రరాష్ట్రానికి అడ్డుపడటానికి సంజీవిరెడ్డి, రంగాలాంటి మహానాయకులు కుట్రలు పన్నారు. కాని ప్రజా వెల్లువ ముందు ఈ కుట్రలన్నీ పటాపంచలైపోయినవి. ఆంధ్రరాష్ట్రం అవతరించనున్నది. ఇక వీరు తమ ఎత్తుగడను మార్చుకొని, నూతనాంధ్ర రాష్ట్రాన్ని కమ్యూనిస్టు ప్రమాదాన్నుండి రక్షించడానికి కంకణం కట్టుకున్నామన్నారు. కమ్యూనిస్టేతరపార్టీలన్నీ కలవాలని ప్రకటనపై ప్రకటనలు గుప్పించారు. కాని విచిత్రమేమంటే సిరా అయినా ఆరిపోకముందే ముఖ్యమంత్రి పదవికోసం కీచులాటలు ప్రారంభమైనవి. మంత్రిపదవులకోసం, ఇతర ఉద్యోగాలకోసం, ఈ పెద్ద గ్రహాలచుట్టూ ఉపగ్రహాలుగూడ చేరినవి

ఆంధ్ర కాంగ్రెసు - తెలుగు మంత్రుల మధ్య 'వివాదం'

ముఖ్యమంత్రిపదవికోసం కీచులాట ప్రథమంగా ఆంధ్ర కాంగ్రెసులోనే ప్రారంభమైంది. ఆంధ్రశాసనసభ పార్టీ నాయకత్వంకోసం సంజీవరెడ్డి, శంకరరెడ్డిగార్లు కాన్వాసు చేసుకున్నారు. నక్కజిత్తులరాజాజీయేగాక కృషికార్ లోక్‌పార్టీవారుగూడ శంకరరెడ్డిగారి కొమ్ముగాశారు సంజీవరెడ్డిగారు తమకు బలం చేకూర్చుకోడానికి ప్రకాశం పంతులుగారికి తాళం వేయ మొదలుపెట్టారు. ఆఖరునిముసంలో శంకరరెడ్డిగారు గుండె జారిపోయి

భగ్నంగాక తప్పదని హెచ్చరిక

నూతనాంధ్రలో పదవుల పంపకంకోసం కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, కృషికార్‌లోక్ పార్టీలమధ్య ప్రారంభమైన గుద్దులాటను యీ వ్యాసం బట్టబయలు చేస్తోంది. స్వార్థ ప్రయోజనాలకోసం జుట్లుముడివేసుకో ప్రయత్నించే యీ పార్టీల బలవంతపు దాంపత్యం ఎంతోకాలం కొనసాగదని కూడా యీ వ్యాసం ఉద్ఘాటిస్తోంది.

పోటీ విరమించుకున్నా, తగాదా మాత్రం సమసిపోలేదు. లోక్‌పార్టీ వారు కాంగ్రెసు శాసనసభపార్టీలో సభ్యులుగా చేరిపోవడంతో ఈ తగాదాలు నూతన రూపం తీసుకున్నాయి.

సంజీవరెడ్డిగారు కాంగ్రెసు సంస్థను చేతిలో పెట్టుకొని శంకరరెడ్డిముఖాన్ను దెబ్బతీయ ప్రయత్నించారు. ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గంచేత ఆంధ్ర మంత్రులమీద విశ్వాసంలేదని తీర్మానం చేయించారు. సంజీవరెడ్డిగారి నాయకత్వం ఆంధ్రరాష్ట్రానంతరం చెల్లుతుందేమో గాని, ఇప్పుడు రాజాజీయే తమ నాయకుడని ఆంధ్ర మంత్రులు ప్రకటించారు. కాంగ్రెసు పార్టీలో లోక్‌పార్టీవారు చేరినతర్వాత నాయకత్వంకోసం కొత్తఎన్నిక జరగాలన్న సూచన దీనిలో ఇమిడివుంది. దీనిమీద సంజీవరెడ్డిగారు భగ్గున మండిపడి ఆంధ్రమంత్రులు రాజాజీగారి గ్రామఫోను పెట్టెలు అని ఆక్షేపించారు.

నీవు....అంటే నీవు....!

ఇక రాజాజీయేనా తక్కువతింది? రాజాజీ శిష్యుడు మంత్రి మాణిక్యవేలు నాయకరు, సంజీవరెడ్డి రాజకీయ బాధితుడనే పేరుతో అనంతపురం పట్టణంలోని లక్ష రూపాయల విలువజేసే 15 యకరాల భూమిని దఖలుచేసుకున్నాడని ఒక వినురు విసిరారు. ఇక ఇంతకాలంగా నోరు మెదపక కూర్చున్న లోక్‌పార్టీవారు సంజీవరెడ్డిగార్ని తూర్పారబడుతున్నారు.

లోక్‌పార్టీ పత్రికైన "వాహిని" 14-5-53 తేదీ సంచికలో "ఆలాపన" అనే శీర్షికలోని ఈ మచ్చుతునక చూడండి:

"దీపం ఉండగానే ఇల్లుచక్కబెట్టుకోమన్న సామెతకంటె నీలం సంజీవరెడ్డిగారే ముందు పుట్టినట్లున్నారు. రాజకీయ బాధితుడన్న మిషమీద అనంతపురం మునిసిపాలిటీ హద్దులలో ఉన్న పదిహేనెకరాల భూమిని భుక్తం చేసుకోవడమే గాక ఉత్తరోత్తరా కదిలించడానికి వీలులేని విధంగా తాము అధికారంలో ఉండగానే ఆ భూమికి పట్టా కూడా పుట్టించుకున్నారు. ఆ విధంగా నీలంవారు ఉత్రవుడిగా సంపాదించిన భూమి విలువ లక్ష రూపాయలకు సైబడి ఉంటుందని ఇటీవలనే మద్రాసు రెవిన్యూ మంత్రి అధికార పూర్వకంగా ప్రకటించాడు. సంజీవరెడ్డిగారు దీపం ఉండగానే యిల్లు చక్కబెట్టుకొని ఎవరికీ చిక్కకుండా అందినంత వరకు ఆస్తి అమర్చుకున్నారు.

"ఇంతకీ ఆ సంజీవరెడ్డిగారినే రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగానూ, ఆంధ్ర కాంగ్రెసు శాసనసభ్యుల నాయకుడుగానూ ఎన్నుకొన్న సభ్యులయుక్తాయుక్త వివక్షణను మెచ్చుకోవాలి.

"లక్ష రూపాయల ప్రభుత్వ ఆస్తి కాజేసిన వ్యక్తి నాయకుడు. రెండు లక్షల ఆస్తికాజేయాలని ప్రయత్నించిన అల్లూరి రాజుగారు రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి. అంతకుమించి అమర్చుకున్న మంతెనరాజుగారు రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు అవుతున్న రోజులివి. అవును మరి నాయకునికి తగినట్లుగా ఉండాలికదా ఉపగ్రహాలు కూడ."

రాజకీయ జూదం

మంత్రి పదవులకోసం సాగే యీ రాజకీయ జూదంలో ఇతర సమస్యలలేనే రాజధాని సమస్యగూడ ఒక పాచికగా తయారైంది. రాయలసీమ పేరుతో విశుగు విరామం లేకుండా శ్రీ బాగు ఒడంబడికను గూర్చి బాకా ఊదిన సంజీవిరెడ్డిగారే, ఈ మధ్య దాన్ని వదలి వేశారు. ప్రజాసోషలిస్టు నాయకులు విజయనగరం మహారాజా విశ్వనాథంగార్ల మన్ననలు పొందడం, కృషికార్‌లోక్‌పార్టీ శాసన సభ్యులు ఎక్కువమంది శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలనుండి వచ్చినవారు గనుక వారిని గూడ చీల్చి వెంటపేసుకోడం ద్వారా తనమంత్రివర్గాన్ని సుస్థిరం చేసుకుందామనే ఉద్దేశ్యంతో యీ మధ్య మూడు మూలనున్న విశాఖపట్టణంలో రాజధాని పెట్టడానికి కుతంత్రాలు మొదలుపెట్టారు. దీనితో కృషికార్ లోక్‌పార్టీ వారు మండిపోయి

శ్రీ చంద్ర రాజేశ్వర్రావు

సంజీవరెడ్డిగారికి వార్నింగు ఇచ్చారు. 14-5-53 వ తేదీ "వాహిని" సంచికలో "రాజధానికొరకు అంతర్నాటకాలు" అనే శీర్షికక్రింద ఈ క్రింది విధంగా వ్రాయబడింది.

సంజీవరెడ్డిగారి హెచ్చరిక

"రాయలసీమ ప్రాంతమై ఉత్తరాంధ్రులకు అందుబాటులో ఉండే తిరుపతి రాజధాని కాదగునని లోక్‌పార్టీ అదిలోనే సూచించింది. జస్టిస్ వాంఛూ కూడా శ్రీబాగ్ ఒడంబడికను మన్నించదలచుకుంటే తిరుపతే రాజధాని కాదగునని పేర్కొన్నారు. "లోక్‌పార్టీ తిరుపతి కావాలంటున్నది కదా రాజధాని విషయంలో మీరేమి చేయబోతున్నారు"ని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా సంజీవరెడ్డిగారు రాజు వెడలెరవి తేజము లలరగ అన్నట్లు జవాబిచ్చారు. "లోక్‌పార్టీవారు కాంగ్రెసు అసెంబ్లీపార్టీలో అసోసియేట్ సభ్యులయ్యారు గనుక పార్టీ ఆదేశానికి బద్ధులు కావలసి వుంటుందని శ్రీవారు సెలవిచ్చారు. లోక్‌పార్టీ వ్యక్తిత్వాన్ని వదులుకోకుండానేఅసోసియేట్స్ సభ్యత్వానికి అంగీకరించిందని, ముందునుండి తిరుపతిలోక్‌పార్టీ సూచించి ఉన్నదని నీలం రెడ్డిగారు గమనించాలి. సంజీవరెడ్డిగారి కాంగ్రెసు కార్యకర్త సభ్యుడైయుండి కూడ శ్రీ వెంకట్రరాయవాచనుడు వారి ఆదేశాన్ని ధిక్కరించి స్వతంత్రంగా కౌన్సిల్ కుపోటీచేస్తే క్రమశిక్షణ చర్యతీసుకోడానికి దమ్ములులేని సంజీవరెడ్డిగారు లోక్‌పార్టీని శాసించగలరను కోవడం భ్రమ. తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదురుతాయా?

అంతర్నాటకం

ఇంతకీ సంజీవరెడ్డిగారి అసలు ఆటాటం లోకానికి తెలియకపోలేదు. ఎలాగైనా హైకోర్టును అనంతపురానికి పట్టుకుపోవాలని వారిపట్టుదల. అందుకు అనువైన ఏచర్యకైనా ఆయన సిద్ధపడుతున్నట్లున్నాడు. తాత్కాలిక రాజధానిని విశాఖపట్టణంలో పెడదామని ఆ ప్రాంతీయులనుబేరదీసి హైకోర్టుఅనంతపురంలో పెట్టేంతవరకూ వాలని పన్నాగమట. ఇటు రాయలసీమ, అటు విశాఖశ్రీకాకుళం జిల్లాలు వెనుకబడిన ప్రాంతాలు గనుక ఆ రెండు ప్రాంతాల వారు ఏకమైతే మధ్య జిల్లాలవారి పని పట్టవచ్చునని నీలం రెడ్డిగారు ఊహించుకున్నారట. "ఎప్పటి కెయ్యది ప్రస్తుతమో" అనిధంగా నటనచేసే నీలం రెడ్డిగారి నిజస్వరూపం ఎవరికి తెలియదని? ఆసమయ ఆంధ్రరాష్ట్రం ప్రసక్తి వచ్చినప్పుడు దానిని వ్యతిరేకించడానికి ప్రత్యేక రాయలసీమ మహాసభ అంటూ పెట్టి, రాయలసీమకు ప్రత్యేక రాష్ట్రం కావాలని పిలుపులు పెట్టిన ఈ పెద్ద మనిషి యిప్పుడు రాయలసీమపట్ల ఎలా వ్యవహరిస్తున్నదీ తెలుస్తూనే ఉన్నది. తమ సొంత రాయలసీమ పట్లనే యిలా తమ స్వార్థానికి అనువైన విధంగా రంగులుమార్చిన రెడ్డిగారు విశాఖజిల్లాల మీద మెంటలికన్నీరు కార్చడం ఎందుకో తెలుసుకోవడం కష్టంగాదు. మేము లోగడ పంచికలలో వివరించినట్లు రా